తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మా ధర్మం

- నిజం నిష్పక్షపాతం
- సమాజం కోసం
- 24/7 వార్తలు
- డిజిటల్ యుగం
- సత్యం మా లక్ష్యం

గురువారం | 16 జూలై 2026 www.tmedia.net.in ఖమ్మం | సంపుటి : 11 | సంచిక : 197


## డిగ్రీ మాత్రమే చదివాను, మంచి ఉద్యోగం ఎక్కడ దొరుకుతుంది?




ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న రంగాల్లో లాజిస్టిక్స్, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, వేర్‌హౌసింగ్ ముఖ్యమైనవి. రిటైల్, తయారీ సంస్థలు, ఈ-కామర్స్, కొరియర్ కంపెనీలు, గిడ్డంగుల్లో వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, డిస్పాచ్ ఎగ్జిక్యూటివ్, ఇన్వెంటరీ క్లర్క్, క్వాలిటీ చెకర్, షిప్‌మెంట్ ట్రాకింగ్ ఎగ్జిక్యూటివ్ వంటి ఉద్యోగాలు డిగ్రీ హోల్డర్లకు అందుబాటులో ఉంటాయి.

### ఏ కోర్సులు నేర్చుకోవాలి?

- అడ్వాన్స్‌డ్ MS Excel (2 నెలలు)
- ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్
- బిల్లింగ్ & జీఎస్టీ ప్రాథమిక కోర్సులు
- లాజిస్టిక్స్ & వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్ (NSDC)

### ఇవి కూడా మంచి అవకాశాలే:

జీఎస్టీ, పేరోల్, అకౌంటింగ్ రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది.

- ట్యాలీ ప్రైమ్
- అడ్వాన్స్‌డ్ ఎంఎస్ ఎక్సెల్
- జీఎస్టీ రిటర్న్స్
- పేరోల్, పీఎఫ్ ప్రాసెసింగ్

హాస్పిటల్స్, విద్యాసంస్థలు, చిన్న మధ్యతరగతి సంస్థలు, CA ఆఫీసుల్లో బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్, అకౌంట్స్ అసిస్టెంట్, పేరోల్ అసిస్టెంట్ ఉద్యోగాలు లభిస్తాయి.

### తక్కువ పోటీ ఉన్న ఉద్యోగాలు

- షిఫ్ట్ డ్యూటీలు ఉండే జాబ్స్
- ఫీల్డ్ వర్క్
- యంత్రాల నిర్వహణ, రిపేర్
- హాస్పిటల్ సర్వీస్



ఈ రంగాల్లో అవకాశాలు కాస్త ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

## స్విమ్స్‌తో 236 స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు

**జీతం రూ.లక్షకు పైనే!**




తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (SVIMS) 236 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

### పోస్టుల వివరాలు

- బ్యాక్‌లాగ్ ఖాళీలు : 24
- రెగ్యులర్ ఖాళీలు : 212

మొత్తం : 236 పోస్టులు

### అర్హతలు



- బి.ఎస్సీ నర్సింగ్ లేదా
- ఇంటర్ + GNM + 6 నెలల మిడ్‌వైఫరీ
- కనీసం 3 సంవత్సరాల అనుభవం
- AP నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ తప

### వయో పరిమితి

18 – 42 సంవత్సరాలు
(01-07-2026 నాటికి)

SC/ST/BC/EWS : 5 సంవత్సరాలు సడలింపు
పీడబ్ల్యూడీ : 10 సంవత్సరాలు సడలింపు

### వేతనం

రూ.38,720 – రూ.1,18,390 వరకు

### ఎంపిక ప్రక్రియ

- రాత పరీక్ష (CBT) – 75 మార్కులు
- అనుభవం – 15 మార్కులు
- ఇంటర్వ్యూ – 10 మార్కులు
- మొత్తం – 100 మార్కులు

### ముఖ్యమైన తేదీలు

- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం : 15 జూలై 2026
- దరఖాస్తు చివరి తేదీ : 10 ఆగస్టు 2026

### దరఖాస్తు విధానం

ఆన్‌లైన్ ద్వారా అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోండి.

వెబ్‌సైట్: https://svimstpt.ap.nic.in/jobs.html

**అప్లికేషన్ ఫీజు :**

• OC / EWS : రూ. 2,360 | • SC / ST / BC : రూ. 1,770 | • PWD : ఫీజు లేదు

## ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం

### అభిరుచులనే వ్యాపారాలుగా మలుచుకుంటున్న యువత



మారుతున్న కాలంతో పాటు నేటి యువత ఆలోచనా విధానంలో చాలా పెద్ద మార్పు వచ్చింది. ఇప్పుడు యువతకి తమకు నచ్చిన పనిని ఎంచుకోవడం ముఖ్యమైంది.. తమ అభిరుచులను, పాషన్‌ను కెరీర్‌గా మార్చుకుంటూ ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారు.

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న అతివలు



అతివలు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ఆధునిక పరిజ్ఞానంతో తమ ఆదాయాన్ని పెంచుకుంటున్నారు.

### అనేక అవకాశాలు

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అతివలకు వివిధ రంగాలలో శిక్షణ అందిస్తోంది.

- బేకరీ ఉత్పత్తులు
- కొబ్బరి నూనె, ఐస్ క్రీమ్ తయారీ
- వస్త్ర కళ
- ఫైల్ తయారీ
- కంప్యూటర్ హార్డ్‌వేర్
- డెస్క్‌టాప్ పబ్లిషింగ్
- బుక్‌కీపింగ్
- అగరబత్తీల తయారీ
- టూరిస్ట్ గైడ్‌లు
- బిజినెస్ కార్‌స్పాండెంట్లు
- పుట్టగొడుగుల సాగు

పాలకొల్లులోని సంస్థ డైరెక్టర్ కిరణ్ కుమార్‌ను 96189 08558 నంబరులో సంప్రదించవచ్చు.

### ఉపాధి వైపు



పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ఉపాధి కల్పన శిక్షణ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పాలకొల్లులో జరుగుతోంది.

- జనవరి నుంచి ప్రారంభం
- ఇప్పటివరకు 250 మందికి శిక్షణ
- ఉన్నచోటనే ఉండి, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం భవిష్యత్తుకు మంచిది.